## సెక్యూరిటీల జారీకి సంబంధించి పెట్టుబడిదారులకు సమాచారం

### చేయవలసినవి

- ✓ ప్రాస్పెక్టస్ / సంక్షేపించబడ్డ ప్రాస్పెక్టస్‌లను చదవాలి మరియు జాగ్రత్తగా ఈ క్రింది వాటిని గమనించాలి:
  - ✓ జారీకి సంబంధించిన నష్టాంశాలు.
  - ✓ లిటిగేషన్స్ మరియు డిఫాల్ట్స్ అంటే; డబ్బు చెల్లించే బకాయిలేమైనా వున్నాయా.
  - ✓ జారీ చేయువారి ఆర్థిక పరిస్థితులు.
  - ✓ జారీ యొక్క ముఖ్యోద్దేశ్యం.
  - ✓ కంపెనీ యొక్క పూర్తి చరిత్ర.
  - ✓ ప్రమోటర్ల యొక్క పూర్వోత్తరాలు.
  - ✓ ధరఖాస్తు చేయడానికి ముందు సూచనలు.
- ✓ ఒకవేళ ఏమైనా అనుమానం తలఎత్తినా లేదా యిబ్బంది వున్నా ఆఫర్ డాక్యుమెంట్‌లో ఇవ్వబడిన కంప్లియన్స్ ఆఫీసర్‌ను సంప్రదించాలి.
- ✓ ఒకవేళ మీకు సర్టిఫికెట్లు ప్రత్యక్షంగా అందకపోయినా లేదా డీమ్యాట్ అకౌంట్‌లో జమా అవ్వక పోయినా లేదా ధరఖాస్తు మొత్తం తిరిగి చెల్లించకపోయినా ఇష్యూ చేసే కంపెనీ యొక్క కంప్లియన్స్ ఆఫీసర్‌కు మీ ఫిర్యాదును నమోదు చేసుకోండి మరియు ఆఫర్ డాక్యుమెంట్‌లో సూచించబడ్డ జారీ పిదప ఇష్యూ యొక్క లీడ్ మేనేజర్‌కు ఫిర్యాదు చేసుకోవచ్చు.

### చేయరానివి

- ✗ మార్కెట్‌లో వచ్చే పుకార్లు లేదా వదంతులకు మోసపోకండి.
- ✗ జారీ చేయువారు లేదా మరెవరైనా ఇచ్చే అస్పష్టమైన ప్రత్యక్ష వాగ్దానాలకు చెవియొగ్గకండి.
- ✗ మార్కెట్‌లో అలాంటి ఇతర కంపెనీలు లేదా జారీ చేయబడిన కంపెనీ యొక్క స్క్రిప్స్ / ఇండెక్స్ మరింతగా దూసుకుపోవడం బట్టి గుడ్డిగా పెట్టుబడులు చేయకండి.
- ✗ జారీ చేయువారి కంపెనీ యొక్క షేర్ ధర స్వల్ప కాలంలో మరింతగా పెరిగి పోతుందన్న ఆశ పెట్టుకోకండి.

## కలెక్టివ్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్స్ (సిఐఎస్)కు సంబంధించి పెట్టుబడిదారులకు సమాచారం

### చేయవలసినవి

- ✓ పెట్టుబడి పెట్టక ముందు మీరు పెట్టుబడి పెట్టబోయే కంపెనీ సెబీతో రిజిస్టర్డ్ అయివుండేట్లు నిశ్చయించుకోండి.
- ✓ ఆఫర్ డాక్యుమెంట్ అందులో మరి ముఖ్యంగా నష్టాంశాల గురించి చాలా జాగ్రత్తగా చదువుకోవాలి.
- ✓ ప్రాజెక్టు యొక్క సామర్థ్యం లేదా స్వయం భరణ శక్తిని పరీక్షించుకోండి.
- ✓ ప్రమోటర్ల యొక్క పూర్వోత్తరాలు మరియు ఈ వ్యాపారంలో వీరి ప్రావీణ్యత, మంచి అవగాహన గలవారో లేదో పరీక్షించుకోవాలి.
- ✓ ఆ సంస్థ లేదా కంపెనీ యొక్క స్థిర ఆస్థులు మరియు వాటి యొక్క అస్సలు విలువ మార్కెట్‌లో ఎంత పల్కుతుందో స్పష్టంగా తెలుసుకోవాలి.
- ✓ కలెక్టివ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజిమెంట్ కంపెనీకి ఈ పథకాలను చక్కగా అమలు పర్చగల అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కలవో, లేదో నిశ్చయించుకోవాలి.
- ✓ ఈ పథకం యొక్క క్రెడిట్ రేటింగ్ ఏమిటి మరియు దాని అవధి ఎంత వరకూ వుందో తెలుసుకోవాలి.
- ✓ పథకం యొక్క పూర్తి వివరాలు (ఎప్రైజల్) పరిశీలించుకోవాలి మరియు సంక్షిప్త ఎప్రైజల్ రిపోర్ట్‌ను చదవాలి.
- ✓ పథకం యొక్క ముఖ్యోద్దేశ్యాలను జాగ్రత్తగా చదవాలి.
- ✓ ఆఫర్ డాక్యుమెంట్‌లో పథకాన్ని గురించి ఇవ్వబడిన ఇంతక్రితం నాటి కార్యకుషలతల మరియు వాగ్ధానాలను క్షుణంగా పరిశీలించుకోవాలి.
- ✓ ఆర్థిక సంవత్సరం అంతమయిన రెండు నెలల లోపలే సిఐఎమ్‌సి వారు వార్షిక రిపోర్టు కాపీని సమకూర్చగల్గేలా హామీ వుండాలి.
- ✓ సెబీ వారు పెట్టుబడిదారులకు డబ్బు తిరిగి చెల్లించడంలో గ్యారెంటీ ఇవ్వడం లేదా బాధ్యత వహించడంలాంటి కార్యాలు నిర్వహించరన్న విషయం గుర్తుంచుకోవాలి.

### చేయరానివి

- ✗ సెబీ రిజిస్ట్రేషన్ లేని ఏ సిఐఎస్ సంస్థలలో పెట్టుబడి పెట్టరాదు.
- ✗ సూచించబడే రాబడులను బట్టి మోసపోకండి.
- ✗ మార్కెట్‌లో వందంతులు మరియు పుకార్లను బట్టి పెట్టుబడి పెట్టకండి.

## డెరివేటివ్స్‌లలో పెట్టుబడికి సంబంధించి పెట్టుబడిదారులకు సమాచారం

### చేయవలసినవి

- ✓ ఎక్స్‌ఛేంజిలలో వెలువడే నియమాలు, నిబంధనలు, ఉప నిబంధనలు మరియు వెల్లడింపులను క్షుణంగా పరిశీలించాలి.
- ✓ సెబీతో రిజిస్టర్డ్ చేయబడిన ట్రేడింగ్ మెంబర్ (TM) లేదా ఎక్స్‌ఛేంజితో రిజిస్టర్డ్ చేయబడిన TM యొక్క అధికార ప్రతినిధితోనైనా మాత్రమే లావాదేవీలు చేసుకోవాలి.
- ✓ అధికార ప్రతినిధితో లావాదేవీలు జరిపేటప్పుడు, ఆ అధికారప్రతినిధి యొక్క TM చేతనే కాంట్రాక్ట్ నోట్ జారీ చేయబడ్డట్లు నిర్ధారణ చేసుకోవాలి.
- ✓ అధికార వ్యక్తులతో లావాదేవీలు జరిపేటప్పుడు, బ్రోకరేజి, పేమెంట్స్, మార్జిన్స్ మొదలగునవి ట్రేడింగ్ మెంబర్‌కు మాత్రమే చెల్లించండి.
- ✓ ట్రేడింగ్ చేయబడిన ప్రతి దాని మీద ట్రేడింగ్ మెంబర్ సంతకం చేయబడి వుండాలి మరియు ఆ ట్రేడింగ్‌కు సంబంధించిన ముఖ్య వివరాలు అలాగే మీ క్లయింట్-ఐడిలు ప్రముఖంగా కనబడేటట్లు వుండాలి.
- ✓ మార్జిన్స్‌కు సంబంధించి డిపాజిట్ చేయబడిన అదనపు మొత్తాలకు అంటే కొల్లేటరల్స్‌కు ట్రేడింగ్ మెంబర్ నుండి రసీదు పొందాలి.
- ✓ క్లయింట్-ట్రేడింగ్ మెంబర్ ఎగ్రిమెంట్ యొక్క వివరాలను క్షుణంగా పరిశీలించండి.
- ✓ TM / క్లియరింగ్ మెంబర్‌కు సంబంధించిన హక్కులు మరియు విధులను బాగా తెలుసుకోండి.
- ✓ మార్కెట్‌లో సంభవించే సంక్షోభాలందు మీ స్థితి ఎలా వుంటుందో బాగా గమనిస్తూ వుండాలి మరియు పిలవబడే మార్జిన్స్ విషయంలో కూడా జాగ్రత్త వహించాలి.
- ✓ డైలీ బేసిస్ మీద మీ భవిష్యత్తు పొజిషన్‌లోని మార్కెట్ మార్జిన్స్‌ను ట్రేడింగ్ మెంబర్ నుండి ప్రోగు చేయడం /చెల్లించడం చేయాలి.

### చేయరానివి

- ✗ రిస్కులను వెల్లడి చేసే డాక్యుమెంట్స్‌ను చదవాలి మరియు వాటిని అవగాహన చేసుకోకుండా ట్రేడింగ్ ప్రారంభించకండి.
- ✗ దేన్ని ట్రేడింగ్ చేసినప్పటికీ దాని యొక్క నష్టాంశాలు మరియు పొందబోయే ప్రయోజనాల గురించి మంచి అవగాహన లేకుండా ఏదీ చేయరాదు.

## బ్రోకర్లు మరియు సబ్-బ్రోకర్లతో లావాదేవీలకు సంబంధించి పెట్టుబడిదారులకు సమాచారం

### చేయవలసినవి

- ✓ సెబీ తో రిజిస్టర్ చేయబడిన మధ్యవర్తులతో (ఇంటర్‌మీడియేటరీ) మాత్రమే లావాదేవీలు జరపండి.
- ✓ ఆ మధ్యవర్తికి సక్రమమైన, చెల్లుబాటయ్యే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ వుండి తీరాలి.
- ✓ ఆ మధ్యవర్తి మార్కెట్‌లో లావాదేవీలు జరపడానికి అనుమతి పొందినవారై వుండేట్లు నిర్ధారించుకోవాలి.
- ✓ మీ తరుపున ఎవరు ఆర్డర్స్ చేస్తారో అది స్పష్టంగా తెలపాలి.
- ✓ మీరు కార్యనిర్వహణ ప్రారంభించక ముందు క్లయింట్ రిజిస్ట్రేషన్ ఫారం మీద మధ్యవర్తి సంతకం చేసేలా నిర్ధారించుకోవాలి.
- ✓ ఇవ్వబడిన నియమ నిబంధనలను క్షుణంగా చదివి, అవగాహన చేసుకున్న పిమ్మటే మీరు మీ బ్రోకర్ లేదా సబ్-బ్రోకర్‌తో ఒడంబడికు రావాలి.
- ✓ ప్రతి దినం మీరు చేసే లావాదేవీల యొక్క కాంట్రాక్ట్ నోట్/కన్‌ఫర్‌మేషన్ మెమో కావాలని తప్పక కోరండి.
- ✓ ప్రతి సెటిల్‌మెంట్ పై బిల్ కావాలని కోరండి.
- ✓ కాంట్రాక్ట్ నోట్ మీద బ్రోకర్ యొక్క పేరు, లావాదేవీ జరిపిన సమయం, దాని నంబర్, ధర మరియు బ్రోకరేజ్‌ల విషయం స్పష్టంగా తెలపబడి వుండేలా నిశ్చయించుకోండి.
- ✓ నియమిత కాలంలో మీ అకౌంట్స్ స్టేట్‌మెంట్ కావాలని కోరండి.
- ✓ చెక్కులు లేదా డ్రాఫ్ట్‌లను మధ్యవర్తి యొక్క వ్యాపార నామం మీదే జారీ చేయాలి.
- ✓ మీ చెల్లింపులు చేసిన 48 గంటలలోపే మీ పేమెంట్/డెలివరీస్ రసీదులు మీకు అందేలా నిర్ధారణ చేసుకోండి.
- ✓ ఒకవేళ ఏమైనా తగాదా తలెత్తితే, వ్రాతపూర్వక ఫిర్యాదులను ఇంటర్ మీడియేటరీకి లేదా స్టాక్ ఎక్స్‌ఛేంజికి లేదా సెబీకి నియమిత సమయం లోపలే దాఖలు చేయాలి.
- ✓ ఒకవేళ ఏదైనా తగాదా మీ సబ్-బ్రోకర్‌తో వస్తే 6 నెలల లోపలే ఈ తగాదా గురించి మెయిన్ బ్రోకర్‌కు తెలియపర్చాలి.
- ✓ ఏదైనా లావాదేవీలు జరపక ముందు స్టాక్ ఎక్స్‌ఛేంజి/సెబీ వారు జారీ చేసే సర్క్యులార్స్ మీద మంచి అవగాహన కల్గివుండాలి.

### చేయరానివి

- ✗ రిజిస్టర్ చేయబడని ఇంటర్ మీడియేటరీస్‌తో లావాదేవీలు జరపకండి.
- ✗ అమోదించబడిన బ్రోకరేజికన్నా ఎక్కువ ఇంటర్ మీడియేటరీకి చెల్లించకండి.
- ✗ ఇతరుల కోసం లావాదేవీలు చేపట్టకండి.
- ✗ అధిక విలువ గల ఆర్డర్స్‌ను ఫోన్ ద్వారా చేసినప్పుడు, వాటికి సంబంధించి వ్రాతపూర్వకమైన నోట్ లేదా మెమోలు తీసుకోవడం మరువవద్దు.
- ✗ సెక్యూరిటీకి సంబంధించిన చెల్లింపులు చేసేటప్పుడు ఖాళీ డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ లేదా స్లిప్స్ మీద సంతకాలు చేసి ఇవ్వకండి.
- ✗ సంతకాలు చేయని డ్యూప్లికేట్ కాంట్రాక్ట్ నోట్, కన్‌ఫర్‌మేషన్ మెమోలను అంగీకరించకండి.
- ✗ అనధికార వ్యక్తులెవ్వరైనా సంతకం చేయబడిన కాంట్రాక్ట్ నోట్‌లు లేదా కన్‌ఫర్‌మేషన్ మెమోలను అంగీకరించకండి.
- ✗ సెక్యూరిటీల పై చెల్లింపులు, అలాగే వాటి డెలివరీలను బ్రోకర్ లేదా సబ్ బ్రోకర్‌లకు చేసేటప్పుడు ఆలస్యం చేయకండి.
- ✗ ఎరచూపించే ప్రకటనలు ఇంకా అలాంటివేవైనా చూసి మోసపోకండి.
- ✗ మార్కెట్‌లోని పుకార్లు లేదా వదంతులకు మోసపోకండి లేదా సందేహంగా ఉన్న లావాదేవీలలో చేయికలపకండి.

ప్రజాహితం కోరి ప్రచురించువారు

# సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌ఛేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)

(www.sebi.gov.in)
(http://investor.sebi.gov.in)

**ఆఫీస్ ఆఫ్ ఇన్వెస్టర్ అసిస్టెన్స్ అండ్ ఎడ్యుకేషన్**
ఎక్స్‌ఛేంజి ప్లాజా
సి-1, బ్లాక్ జి
బాంద్రా కుర్లా కాంప్లెక్స్
ముంబాయి-400 051.

---

డిస్క్లైమర్: ఈ అంశాన్ని సాధారణ రీతిలో విస్తృత శ్రేణిలో ప్రతి వొక్కరూ అంటే దీన్ని చదివేవారందరూ అర్థం చేసుకొనే రీతిలో కూర్పు చేయబడి మీకు బహుకరిస్తున్నాం. ఇందలి విషయాలు చట్టాలను, సర్క్యులార్స్‌ను, నియమాలు, నిబంధనలను మరియు మార్గదర్శకాలను అనువదించడంగానీ లేదా విషదీకరించడంలాంటి ఉద్దేశ్యాలతో చేయలేదు.

## టేక్‌ఓవర్ నిబంధనల క్రింద ఓపెన్ ఆఫర్‌కు సంబంధించి పెట్టుబడిదారులకు సమాచారం

### చేయవలసినవి

- ✓ ఆఫర్‌ను అనుమతించుటకు నిశ్చయించుకోవడానికి ముందు కాంపిటీటివ్ ఆఫర్ మరియు రివిజన్ ఆఫ్ ఆఫర్‌ల గురించి మంచి అవగాహన కల్గివుండాలి.
- ✓ కాంపిటీటివ్ ఆఫర్స్ లేదా రివిజన్స్ ఆఫ్ ఆఫర్స్ గురించి దేశంలో వెలువడే వార్తా పత్రికలు / సెబీ వెబ్‌సైట్‌లలో వెలువడే వివరాలను తెలుసుకోవాలి.
- ✓ ఈ ఆఫర్, లెటర్ ఆఫ్ ఆఫర్‌లో ఇవ్వబడిన చట్టబద్ధమైన అంగీకారాలను లేదా అలాంటి వాటి విషయాలకు అనుగుణంగా వుండి తీరాలి.
- ✓ ఈ ఆఫర్ వలన కంపెనీ డీలిస్టింగ్ అయ్యే పరిస్థితులేమైనా వున్నాయేమో పరిశీలించుకోవాలి.
- ✓ డీమెటీరియలైజ్డ్ గావించబడ్డ ఈక్విటీ షేర్స్ అయితే, ఆఫర్ ముగియక ముందే స్పెషల్ డిపాజిటరీ అకౌంట్‌కు జమ అయ్యేట్లు నిర్ధారించుకోవాలి.
- ✓ డాక్యుమెంట్స్ హ్యాండ్ డెలివరీ చేయబడిన సమయం మరియు వాటి తేదీని లెటర్ ఆఫ్ ఆఫర్‌లో జాగ్రత్తగా నమోదు చేయబడేలా చూసుకోవాలి.
- ✓ అంగీకారం లేదా ఏక్సెప్టెన్స్ అందచేయడానికి ముందు ఆఫర్ రివిజన్ యొక్క ఆఖరి దినం (అంటే ఆఫర్ అంతమయ్యే తేదీకి 7 పని వేళల ముందు) వరకూ వేచి వుండాలి.
- ✓ మీరు సమర్పించిన షేర్లు విత్‌డ్రా చేసుకోగోరినట్లయితే, ఆఫర్ యొక్క అంతం దినానికి 3 పని వేళ దినాలకు ముందు విత్‌డ్రావల్ ఫారంతో పాటు లెటర్ ఆఫ్ ఆఫర్‌ను జతపర్చి ప్రత్యేకించబడిన కలెక్షన్ సెంటర్ వద్ద జమచేయాలి.
- ✓ అంగీకార పత్రం, ట్రాన్స్‌ఫర్ డీడ్, డిపాజిటరీ సూచనలు మరియు విత్‌డ్రావల్ ఫారం మీద చేయబడిన సంతకాలు కంపెనీ వద్ద నమోదు చేయబడినవై మరియు ఒకే విధంగా వుండితీరాలి.
- ✓ ఆఫర్ డాక్యుమెంట్ గనుక అందకపోతే, ఆఫర్ నుండి వైదొలగడం కోసం సాదా కాగితం మీద అర్జీ వ్రాసి అందు వాటి వివరాలన్నీ పొందు పర్చి ఇవ్వాల్సివుంది.

### చేయరానివి

- ✘ మీ అంగీకారం సమర్పించడానికి ఆఫర్ అంతిమ తేదీ వరకూ వేచి వుండరాదు.
- ✘ మీరు పంపబోయే ట్రాన్స్‌ఫర్ డీడ్ మీద కొనేవారి లేదా ట్రాన్స్‌ఫరీ వివరాలు పూర్తి చేయకండి.
- ✘ పూర్తి చేయని అప్లికేషన్ ఫారం లేదా చెల్లుబాటుగాని డాక్యుమెంట్‌ని పంపరాదు.

## సెక్యూరిటీలను తిరిగి కొనుగోలుకు (బైబ్యాక్) సంబంధించి పెట్టుబడిదారులకు సమాచారం

### చేయవలసినవి

- ✓ ప్రతిపాదించబడిన బైబ్యాక్‌కు సంబంధించి ఇవ్వబడిన ప్రత్యేక తీర్మానం యొక్క వివరాలను చదివిన పిమ్మటే ఓటు వేయండి.
- ✓ గత కొన్ని నెలలుగా ఉన్న మార్కెట్ ధర, మరియు ప్రతి షేర్‌పై వచ్చే రాబడి, బుక్ వాల్యూ మొదలైన వాటిని బై-బ్యాక్ ఆఫర్ చేస్తున్న ధరతో పోల్చి చూడండి.
- ✓ ఆఫర్ చేయబడే ధర సముచితమైందా లేదా అని నిర్ధారించుకోవాలి.
- ✓ షేర్లు సమర్పించడం కోసం అప్లికేషన్ ఫారంను పూర్తి చేయడంలో చాలా జాగ్రత్త వహించాలి మరియు దాన్ని పూర్తిగా చదివిన పిమ్మటే పూర్తి చేయాలి.
- ✓ మీ అప్లికేషన్ కలెక్షన్ సెంటర్లకు గడువు ముగియక ముందే పంపేలా నిర్ధారించుకోండి.
- ✓ మీకు లెటర్ ఆఫ్ ఆఫర్ సముచితమైన సమయానికి అందకపోతే, వెంటనే మీ మర్చెంట్ బ్యాంకర్‌ను సంప్రదించాలి.
- ✓ లెటర్ ఆఫ్ ఆఫర్‌లో అవసరమైన వివరాలన్నీ చక్కగా కనబడేటట్లు వ్రాయాలి.
- ✓ లెటర్ ఆఫ్ ఆఫర్‌లో అడగబడిన డాక్యుమెంట్స్ అన్నీ తప్పక సమకూర్చాలి.
- ✓ లెటర్ ఆఫ్ ఆఫర్‌లో తెలుపబడిన రీతిలోనే (అంటే పోస్ట్ / కొరియర్ / హ్యాండ్ డెలివరీ / ఆర్డినరీ పోస్ట్ మొదలగు సాధనాల ద్వారా) అప్లికేషన్‌ను పంపాలి.
- ✓ సమర్పించబడ్డ షేర్స్ యొక్క సొమ్ము నిర్ణయించబడ్డ సమయానికి అందకపోయినా లేదా కంపెనీ నుండి ఏ సమాచారం లేకపోతే వెంటనే మర్చెంట్ బ్యాంకర్‌ను (ఎమ్‌బి) సంప్రదించాలి.
- ✓ కంపెనీకి విరుద్ధంగా ఏదైనా ఇబ్బందులుంటే, లెటర్ ఆఫ్ ఆఫర్‌లో సూచించబడిన ఫిర్యాదుల ఆఫీసర్‌ను సంప్రదించాలి.
- ✓ కంపెనీ ఒకవేళ కంపెనీ చట్టంలోని నియమ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే వెంటనే కంపెనీ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేయాలి.
- ✓ బైబ్యాక్‌కు సంబంధించిన విధానాలకు విరుద్ధంగా ఏవైనా ఫిర్యాదులుంటే మర్చెంట్ బ్యాంకర్‌ను సంప్రదించాలి.

### చేయరానివి

- ✘ అనేక అప్లికేషన్‌లను దాఖలు చేయకండి.
- ✘ అప్లికేషన్ ఫారంను చక్కగా స్పష్టంగా పూర్తి చేయడం మరువకండి.
- ✘ అప్లికేషన్ ఫారం పాడవ్వకుండా చూడండి.
- ✘ అప్లికేషన్ ఫారం క్రాస్ చేయడం లేదా కత్తిరించడం చేయకండి.
- ✘ అప్లికేషన్ ఫారంను తప్పు అడ్రస్‌కు పంపకండి.
- ✘ ఆఫర్ ముగిసిన తేదీ తర్వాత అప్లికేషన్ పంపకండి.
- ✘ అప్లికేషన్ ఫారంలో పూర్తి సమాచారం ఇవ్వడం మరువకండి.
- ✘ అప్లికేషన్ ఫారం మీద సంతకం చేయడం మరువకండి.
- ✘ అప్లికేషన్ ఫారం మీద తప్పుడు లేదా వ్యతిరేకం కల్గించే సమాచారం ఇవ్వకండి.

## సెక్యూరిటీలలో లావాదేవీలకు సంబంధించి పెట్టుబడిదారులకు సమాచారం

### చేయవలసినవి

- ✓ స్టాక్ ఎక్స్‌ఛేంజి ద్వారానే లావాదేవీలు జరపాలి.
- ✓ సెబీ చేత రిజిస్టర్డ్ చేయబడిన ఇంటర్‌మీడియేటరీల ద్వారానే లావాదేవీలు జరపాలి.
- ✓ అకౌంట్ ఓపెనింగ్‌కు సరిగ్గా చేయుటకై కావలసిన నియమాలన్నీ పాటించాలి. (క్లయింట్ రిజిస్ట్రేషన్, క్లయింట్ అగ్రిమెంట్ ఫారంలు మొదలగునవి)
- ✓ ''క్లయింట్ అగ్రిమెంట్ గురించి తెలుసుకోండి'' అనే కరపత్రం అడిగి తీసుకొని దానిపై సంతకం చేయండి.
- ✓ ఏదైనా లావాదేవీలు జరుపక ముందు సెక్యూరిటీలు మరియు డెరివేటివ్స్ నందు పెట్టుబడితో సంబంధిత రిస్కుల గురించి మంచి అవగాహన చేసుకోండి.
- ✓ ఒక పెట్టుబడికి సంబంధించి రిస్కు, రాబడుల విషయాలు, నగదుచేసుకోగల సదుపాయం మరియు భద్రతా విషయాలలో మీ పెట్టుబడిపై ఒక నిర్ణయానికి రావాలి.
- ✓ లావాదేవీలు జరపక ముందే మీకేమైనా సందేహాలుంటే వాటిని మీ బ్రోకర్‌తో కూర్చుని చర్చించండి.
- ✓ బహిరంగంగా లభ్యమయ్యే సమాచారం మరియు వాటి యొక్క ప్రాథమిక సూత్రాలనన్నింటినీ పరిగణలోనికి తీసుకొని మంచి అవగాహన ఆధారం మీదే పెట్టుబడులు పెట్టుకోండి.
- ✓ మీ బ్రోకర్, సబ్-బ్రోకర్ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్‌కు నిర్దిష్టమైన, స్పష్టమైన సూచనలను మీరు ఇవ్వండి.
- ✓ మీ లావాదేవీలందు చాలా జాగరూకత వహించండి.
- ✓ మీ లావాదేవీల కోసం కాంట్రాక్ట్ నోట్ కావాలని కోరండి.
- ✓ కాంట్రాక్ట్ నోట్ వివరాలన్నీ అందిన వెంటనే పరీక్షించుకోండి.
- ✓ మీ ట్రేడింగ్‌కు సంబంధించి ఇవ్వబడే వివరాలు మరియు ఎక్స్‌ఛేంజి వెబ్‌సైట్‌లో లభ్యమయ్యే వివరాలు తనిఖీ చేసుకోవాలి.
- ✓ మీ డిపాజిటరీ పార్టిసిపెంట్ నుండి మీకందే లావాదేవీలు మరియు హోల్డింగ్ స్టేట్‌మెంట్ ఇలా రెండింటినీ పరస్పరంగా క్షుణంగా తనిఖీ చేసుకోవాలి.
- ✓ మీ పెట్టుబడులకు సంబంధించిన డాక్యుమెంట్స్ అన్నింటినీ చాలా భద్రంగా వుంచాలి.
- ✓ డిపి వారిచే జారిచేయబడిన డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్స్ (డిఐఎస్) బుక్ చాలా జాగ్రత్త నిర్వహించుకోవాలి.
- ✓ మీ డిఐఎస్ నంబర్ ముందుగానే ప్రింట్ చేయబడేట్లు మరియు మీ అకౌంట్ నంబర్ (క్లయింట్ ఐడి) కూడా ముందే స్టాంపింగ్ అయ్యేట్లు చూసుకోండి.
- ✓ మీరు తరచుగా లావాదేవీలు జరపకుండావుంటే, మీ డీమ్యాట్ అకౌంట్‌కు ఇవ్వబడే ఫ్రీజింగ్ ప్రయోజనాలను పొందడం మరువకండి.
- ✓ నిర్ణీత కాలంలోనే కట్టాల్సిన మార్జిన్స్ కట్టేయండి.
- ✓ షేర్స్ అమ్మినా లేదా కొన్నా నిర్ణీత కాలంలోనే షేర్స్ డెలివరీ చేయడం మరియు డబ్బు కట్టడంలాంటి పనులు వెంటనే నిర్వహించండి.
- ✓ జనరల్ బాడీ మీటింగ్స్‌లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గానీ పాల్గొనండి.
- ✓ మీకుగల హక్కులు మరియు బాధ్యతలను క్షుణంగా ఎరిగి వుండాలి.
- ✓ ఒకవేళ ఏమైనా ఫిర్యాదులుంటే సంబంధిత అధికారులను సంప్రదించి సమయానికి తగినట్లు అది పరిష్కారమయ్యేట్లు చూసుకోండి.

### చేయరానివి

- ✘ సెక్యూరిటీలను మార్కెట్‌లో కాకుండా వేరేగా తీసుకోరాదు.
- ✘ రిజిస్టర్డ్‌చేయబడని ఇంటర్‌మీడియేటరీస్‌తో లావాదేవీలు జరపరాదు.
- ✘ ఉత్తుత్తి వాగ్దానాలకు మరియు అవాస్తవిక రాబడులకు మోసపోకండి.
- ✘ వదంతులు మరియు పుకార్ల ఆధారంపై పెట్టుబడి పెట్టకండి; పెట్టుబడికి ముందు బాగా పరిశీలించండి.
- ✘ పెట్టుబడిలో వుండే రిస్కుల విషయం తెలుసుకోవడం మరువకండి.
- ✘ మార్కెట్‌లో మారుమ్రోగే వందంతులను నమ్మకండి.
- ✘ ప్రాథమికంగా అంత మంచి పలుకుబడిలేని కంపెనీలలో కొన్ని కొన్ని ఆమోదయోగ్యంకాని కథలు, కథనాలనుబట్టి ట్రేడింగ్ వాల్యూం, మరి ధర అకస్మాత్తుగా పెరిగిపోవడంలాంటివి జరగవచ్చు. వాటికి మీరు ఆకర్షితులు కాకండి.
- ✘ గుంపులో ఒకరం అన్నట్లు లేదా ధోరణితోపాటు పోవడం లాంటివి అనుసరించకండి-ఇవి మీకు విరుద్ధంగా పనిచేయవచ్చు.
- ✘ అప్పటికప్పుడు అందే కొంత సమాచారాన్నిబట్టి మెలగకండి.
- ✘ మార్కెట్ యొక్క కాలాన్ని మీరు నిర్ణయించకండి.
- ✘ ఒకవేళ ఏదైనా అనుమానం లేదా సంకటాలు సంభవిస్తే వాటికి సంబంధిత అధికారుల్ని మాత్రమే సంప్రదించడంలో ఏమాత్రం వెనకాడకండి.
- ✘ మీ డీమ్యాట్ అకౌంట్ యొక్క డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్స్ మీద సంతకంచేసి అలా ఖాళీగా ఎక్కడపడితే అక్కడ వదిలేయకండి, లేదా ఎవ్వరికీ ఇవ్వకండి.
- ✘ డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్స్ (డిఐఎస్)ల మీద అలా సంతకం చేసి ఖాళీగా వదిలేయకండి లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్ వద్ద వదలకండి. అంతేగాక సమయం వృధాకాకుండా వుంటుందని మీ బ్రోకర్ వద్ద వదిలేయకండి. ఇలా మీరు అజాగ్రత్తగా వుంటే అది మీకు పెద్ద ముప్పు వాటిల్లేలా చేస్తుంది.

## మ్యూచువల్ ఫండ్స్ నందు పెట్టుబడులకు సంబంధించి పెట్టుబడిదారులకు సమాచారం

### చేయవలసినవి

- ✓ పెట్టుబడి పెట్టుటకు ముందు ఆఫర్ డాక్యుమెంట్‌ను జాగ్రత్తగా చదవాలి.
- ✓ మ్యూచువల్ ఫండ్స్ నందు పెట్టే పెట్టుబడులు సంక్షోభాలతో కూడినవి అని గమనించాలి.
- ✓ అప్లికేషన్ ఫారంలో మీ బ్యాంక్ అకౌంట్ నంబర్ తెల్పండి.
- ✓ మీ పెట్టుబడుల ఉద్దేశ్యాలు మరియు సంక్షోభాలను చవిచూడగల అంశాలపై ఆధారపడిన పథకాలలో పెట్టుబడి పెట్టుకోండి.
- ✓ మార్కెట్ పరిస్థితులను బట్టి ఒక పథకం యొక్క నెట్ అస్సెట్ వేల్యూ మార్పు చెందగలదన్న విషయం గమనించాలి.
- ✓ పెట్టుబడి పెట్టక ముందు ఆఫర్ డాక్యుమెంట్/మెమొరాండంలోని కీలక సమాచారం యొక్క కాపీ కావాలని కోరండి.
- ✓ ఒక పథకం యొక్క గతంలోని కార్యకుషలత భవిష్యత్తులోని కార్యకుషలతలకు సూచీకాదు.
- ✓ ఒక పథకం యొక్క గతంలోని కార్యకుషలత భవిష్యత్తులో కూడా కొనసాగగలదన్న హామీ లేదు.
- ✓ మీరు పెట్టుబడి పెట్టిన పథకం యొక్క నెట్ అస్సెట్ వాల్యూ పోకడలను క్రమంగా కనిపెడ్తూ వుండాలి.
- ✓ మీరు పెట్టుబడి పెట్టిన డబ్బు యొక్క స్టేట్‌మెంట్ మీరు పొందగల్గేలా నిర్ధారించుకోవాలి.
- ✓ పథకం యొక్క కార్యకుషలతకు సంబంధించి తాజా సమాచారాన్ని క్రమంగా సేకరించుకోవాలి.

### చేయరానివి

- ✘ ఏదో కమిషన్ లేదా యితర ప్రోత్సాహకాలు, బహుమతులు మొదలగునవి ఎరచూపి వచ్చే పథకాలపై పెట్టుబడిపెట్టకండి.
- ✘ పథకం యొక్క పేరు, మ్యూచువల్ ఫండ్ పేర్లనుబట్టి మోసపోకండి.
- ✘ అవాస్తవిక రాబడులపై ఇచ్చే వాగ్ధానాలకు మోసపోకండి.
- ✘ పెట్టుబడినందు ప్రమేయం గల నష్టాంశాలు విషయం మాత్రం మరువకండి.
- ✘ ఏదైనా ఇబ్బంది కల్గితే, సముచితమైన సమయంలోనే సంబంధిత వ్యక్తులను సంప్రదించాల్సివుంది.
- ✘ అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎమ్ఎఫ్ఐ)తో రిజిస్టర్డ్‌కాని ఏ ఏజెంట్ లేదా డీలర్‌లతో లావాదేవీలు జరపరాదు.

Telugu

# సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌ఛేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)

పెట్టుబడిదారులకు సమాచారం
ఈ క్రింది అంశాలకు సంబంధించి

సెక్యూరిటీల జారీ

డెరివేటివ్స్‌లో పెట్టుబడి

కలెక్టివ్ ఇన్‌వెస్ట్‌మెంట్ స్కీమ్ (సిఐఎస్)

బ్రోకర్లు & సబ్-బ్రోకర్లతో లావాదేవీలు

మ్యూచువల్ ఫండ్స్‌లలో పెట్టుబడి

సెక్యూరిటీలను తిరిగి కొనుగోలు

టేక్‌ఓవర్ నిబంధనల క్రింద ఓపెన్ ఆఫర్

సెక్యూరిటీలలో లావాదేవీలు